కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 11, జనవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# శీనన్న కంట కన్నీరు..

- ఖమ్మం సభలో భావోద్వేగానికి గురైన పొంగులేటి
- బాధను దిగమింగి... ధైర్యం చెప్పా...!
- నాతో పాటు నన్ను నమ్ముకున్న వారందరినీ గత ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసింది
- ఇందిరమ్మ రాజ్యంలో నిరుద్యోగ యువతకు భవిష్యత్తు
- రైట్ చాయిస్ ఆత్మీయ అభినందన సభలో మంత్రి శ్రీనివాసరెడ్డి
- పొంగులేటి రాజకీయ ప్రస్థానంపై లఘు చిత్ర ప్రదర్శన



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రజానేత, రాష్ట్ర మంత్రి పొంగులేటి శీనన్న కంట కన్నీరొలికింది. ఎప్పుడూ గంభీరమైన స్వరంతో సభావేదికలపై గర్జించే పొంగులేటి శ్రీనివాస రెడ్డి దుఃఖ స్వరంతో మాట్లాడారు.. దీంతో బుధవారం ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగిన మిగతా 2లో..

## కొత్త 'బంగారు' లోకం..

- ఖమ్మంలో లైట్ వెయిట్ గోల్డ్ ఎగ్జిబిషన్
- ఇల్లందు క్రాస్‌రోడ్‌లో లక్ష్మీశ్రీనివాస జ్యూయలరీస్‌లో ఏర్పాటు
- జనవరి10నుండి 16వరకూ ప్రదర్శన
- ఎగ్జిబిషన్‌ను లాంచనంగా ప్రారంభించిన ఖమ్మం మేయర్
- వివిధ ఆకృతుల్లో అతివల మనసు దోస్తున్న గోల్డ్



3



# తస్మాత్ జాగ్రత్త...

- బెంబేలెత్తిస్తున్న సైబర్ మోసాలు
- ఆరు గ్యారంటీల పేరుతో కొత్త రక దోపిడీ

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

"సర్ నమస్తే.. మేము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున మీకు కాల్ చేస్తున్నాము.. మీరు ఆరు గ్యారెంటీ పథకాలకు అప్లై చేసుకున్నారు కదా..? అయితే మీకు ఆ పథకాలు వర్తించాలంటే మీ ఫోన్ కి ఒక ఓటీపీ పంపుతున్నాము.. దయచేసి ఆ నెంబర్ చెప్పండి. ఆ వెంటనే మీరు దరఖాస్తు చేసుకున్న స్కీం మీకు వర్తిస్తుంది.." ఈ తరహా ఫోన్ కాల్స్ వస్తే తస్మాత్ జాగ్రత్త.! పొరపాటున ఓటీపీ చెప్పారో మీ బ్యాంకు ఖాతాలో డబ్బులు ఒక్క రూపాయి కూడా లేకుండా ఖాళీ అయినట్లేనని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఆరు గ్యారెంటీల దరఖాస్తుదారులే అస్త్రంగా సైబర్ నేరగాళ్లు వల విసురున్నారు. ఇప్పటికే పలువురికి ఈ తరహా ఫోన్లు వస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఇలా పలువురికి ఈ తరహా ఫోన్లు రావడంతో వారికి అనుమానం వచ్చి పోలీసులకి సమాచారం ఇచ్చారు. దీంతో ఆరా తీసిన పోలీసులకు నివ్వెరపోయే నిజం తెలిసింది. ఇది సైబర్ నేరగాళ్ల పనేనని భావించిన పోలీసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. "తెలంగాణ ప్రజలారా అలర్ట్..! ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీ లకు దరఖాస్తు ఇచ్చారా..? మీకు పథకాలు మంజూరు చేస్తామని చెప్పి మొబైల్ ఓటీపీ అడిగే ఫోన్ కాల్ మీకు కూడా రావొచ్చు. ఏమరపాటులో ఓటీపీ చెబితే ఖాతా ఖాళీ అయినట్లే లెక్క. ఓటీపీ చెప్పి డబ్బులు పోగొట్టుకోకండి" అంటూ పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఈ సందేశంతో వాట్సాప్ గ్రూపుల్లో పోస్టులు పెట్టి మరీ అలెర్ట్ చేస్తున్నారు. ఎవరికైనా ఇలాంటి కాల్స్ వస్తే వెంటనే కాల్ కట్ చేయమని చెబుతున్నారు. ఒకవేళ పొరపాటున ఓటీపీ చెప్పినా ఆ వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం మర్చిపోవద్దని సూచిస్తున్నారు. ప్రజాపాలన దరఖాస్తుకు 6వ తేదీతో గడువు ముగియగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు కోటి 25 లక్షల అప్లికేషన్లు వచ్చిన సంగతి తెలిసిందే.



# శీనన్న కంట కన్నీరు..

(మొదటిపేజీ తరువాయి..)

సభకు హాజరైన వారిలో నిశ్శబ్దం ఆవరించింది. బీఆర్ఎస్ పార్టీ అధికారం లో ఉడగా తాను బయటికి వచ్చిన సందర్భంలో తనతో పాటు తన ఆత్మీయులను, అనుచరులను అనేక మందికి బీఆర్ఎస్ పెట్టిన ఇబ్బందులను గుర్తు చేసుకుని మంత్రి శీనన్న భావోద్వేగానికి గురయ్యారు.. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..

గత ఏడాది ఇదే సమయంలో గత ప్రభుత్వం నాతో పాటు నన్ను నమ్ముకున్న వాళ్ళను అనేక ఇబ్బందులకు, అవమానాలకు గురిచేసింది... ఆ సమయంలో నా అనుచరులందరికి నన్ను కలిసిన సమయంలో బాధను దిగమింగి....వారికి ధైర్యం చెప్పా... నా బాధను కూడా వ్యక్త పరిస్తే ఎక్కడ నా వాళ్ళు ఇబ్బంది పడతారోననే ఉద్దేశ్యంతో ఒంటరిగా కూర్చొని కన్నీళ్లు పెట్టుకున్నానంటు.... గతాన్ని గుర్తుచేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

రైట్ చాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ అభినందన వేడుక సభలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో నిరుద్యోగ యువత వివక్షతకు గురయ్యారని.. నిరుద్యోగులు అందరూ కలసి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారన్నారు. మా ప్రభుత్వం ఈ ఏడాది రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామని.. టీ ఎస్ పి ఎస్ సి ప్రక్షాళనకు మొదటి అడుగు పడిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల వారికి నాయ్యం జరుగుతుందని హామీ ఇచ్చారు.

### పొంగులేటి రాజకీయ ప్రస్థానంపై లఘు చిత్ర ప్రదర్శన

రాజకీయాల్లోకి వచ్చింది మొదలు.. మంత్రి వరకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్థానాన్ని లఘుచిత్రం రూపంలో ప్రదర్శించారు. ఈ డాక్యుమెంటరీ రూపకర్త రైట్ చాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ ను పొంగులేటితో పాటు పలువురు అభినందించారు. ఈ సందర్భంగా రైట్ చాయిస్ అకాడమీ ఆధ్వర్యంలో గతేడాది నిర్వహించిన నిరుద్యోగుల సదస్సు నుంచే బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై తాను గళం వినిపించిన విషయాన్ని పొంగులేటి గుర్తు చేసుకున్నారు.





# ‘మీనాక్షి కంటి హాస్పిటల్’ ఉచిత వైద్య శిబిరం సక్సెస్

- వంద మందికి పైగా కంటి పరీక్షలు
- పలువురికి ఉచితంగా మందులు పంపిణీ..

**ముదిగొండ, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని మెడినోవా హాస్పిటల్ పక్కన బాటా షోరూం ఎదురుగా వైరా రోడ్‌లో ఉన్న మీకాక్షి కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధ వారం ఖమ్మం జిల్లా ముదిగొండ మం డలం వల్లభిలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది. ప్రముఖ కంటి శస్త్ర చికిత్స నిపుణులు, మీనాక్షి కంటి హాస్పిటల్ అధినేత డా.కే.శ్రీధర్ గౌడ్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి ముదిగొండ మండలంలోని పలువురు కంటి పరీక్షలు చేయించుకునేందుకు గాను మెడికల్ క్యాంపుకు తరలి వచ్చారు. ఈ సందర్భంగా సుమారు వంద మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 30మందికి కంటి ఆపరేషన్ అవసరముందని గుర్తించి వారిని ఖమ్మం హాస్పిటల్‌కు రిఫర్ చేశారు. మరో 40మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఉద్దేశించి డా.శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ..సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నట్టుగా ప్రతీ ఒక్కరూ తమ కండ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలని అన్నారు. కంటి చూపు మానవుని జీవితంలో అత్యంత విలువైందన్నారు. కంటి చూపులేకపోతే అందమైన రంగుల ప్రపంచం అంధకారం అవుతుందన్నారు. కంటి చూపు మందగించినా, కంటిలో ఎలాంటి లోపాలు తలెత్తినా కంటి వైద్యులను సంప్రదించాలని అన్నారు. ప్రస్తుత బిజీ జీవితంలో, మనిషి ఆహారపు అలవాట్లలో, కలుషితమైన పదార్ధాలతో మనిషి తరచుగా అనారోగ్యం భారిన పడుతున్నారని అన్నారు. మిగతా జ్ఞానేంద్రియాలలో అన్నింటికంటే అత్యంత కీలకమైన కంటిని కాపాడుకోవడానికి అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలని డా.శ్రీధర్ గౌడ్ సూచించారు. ఇ కార్యక్రమంలో మీనాక్షి కంటి హాస్పిటల్ సిబ్బంది, నాగరాజు పాల్గొన్నారు.






# సామాన్య ప్రజల దరఖాస్తులు తీసుకోరా..?

- కనీసం పరిశీలనకు నోచుకోని దరఖాస్తులు
- ఎంపీడీవో,ఎమ్మార్వో, కార్యాలయాల్లో క్రింది స్థాయి అధికారులు వారి ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు ఖండన
- సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎండీఓ, ఎంఆర్ఓ లకు వినతి పత్రాలు

**పెనుబల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

స్థానిక ఎమ్మార్వో ఎండిఓ కార్యాలయాల్లో సామాన్య ప్రజలు దరఖాస్తు చేసుకొనుటకు వెళ్ళిన సందర్భాల్లో, వారి యొక్క దరఖాస్తులను కూడా చూడకుండా ముఖాన్ని విసిరి పారేస్తున్న వైనాలను, సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్రావు ఖండిస్తూ, ఎంపీడీవో ఎమ్మార్వో దృష్టికి ఈ విషయాలను మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా అధికారు దృష్టికి తీసుకొచ్చిన అంశాలు, సామాన్య ప్రజలు పెట్టే దరఖాస్తులను పరిశీలన చేయాలని, క్యాస్ట్,ఇన్కమ్, నివాస ధ్రువీకరణ పత్రాలను తక్షణమే అందజేయాలని, మీ సేవలో దరఖాస్తు చేసుకున్న తర్వాత ఆ దరఖాస్తులు ఎమ్మార్వో ఆఫీసుల్లో మూలపారేస్తున్నారని, సామాన్య ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, లంచం ఇస్తేనే పని సాగే పరిస్థితిలోకి అధికారులు ఉన్నారని ఆయన అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. ఇట్టి విషయాలను ఎంపీడీవో ఎమ్మార్వోలు వాళ్ళ క్రింది స్థాయి అధికారులతో మాట్లాడి కంట్రోల్ చేస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఎటువంటి జరక్కుండా మేము జాగ్రత్తలు తీసుకుంటామని, మండల అధికారులు సిపిఎం పార్టీకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరపతి రావు, సిపిఎం సీనియర్ నాయకులు మామిళ్ళ వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు తడికమళ్ళ చిరంజీవి, కండే సత్యం, పోటు. రాజారావు,రామారావు, తదితరులు పాల్గొన్నారు.









# కొత్త 'బంగారు' లోకం..

- ఖమ్మంలో లైట్ వెయిట్ గోల్డ్ ఎగ్జిబిషన్
- ఇల్లందు క్రాస్‌రోడ్‌లో లక్ష్మీశ్రీనివాస జ్యూయలరీస్‌లో ఏర్పాటు
- జనవరి10నుండి 16వరకూ ప్రదర్శన
- ఎగ్జిబిషన్‌ను లాంచనంగా ప్రారంభించిన ఖమ్మం మేయర్
- వివిధ ఆకృతుల్లో అతివల మనసు దోస్తున్న గోల్డ్..





వనం నాగయ్య, కెరటం న్యూస్

బంగారం అంటే విలువైన లోహమే కాదు.. పెట్టుబడి సాధనం కూడా.. శరీరాకృతికి వన్నె తెచ్చే ఆభరణమే కాదు..భవిష్యత్తు అవసరాలకు భరోసా నిచ్చే మదుపు కూడా..అలాంటి పసిడి ధరలు అందనంత వేగంగా పరుగులు పెడుతూ నానాటికీ పెరిగిపోతున్నాయి.. ఎప్పటికప్పుడు ఆల్ టైమ్ రికార్డులు తిరగరాస్తూ ధరలు మిడిసిపడుతున్నాయి.. ఇటీవల డాలర్ ధర రూ.82 దాటిపోతుండటంతో ప్రపంచ వ్యాప్తంగా బంగారం ధరలు అమాంతం పెరిగిపోతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లోనే ఖమ్మం నగరం ఇల్లందు క్రాస్‌రోడ్‌లో ఉన్న లక్ష్మీశ్రీనివాస జ్యూయలరీస్ వారు అతివలకు అందుబాటు ధరల్లో, అసలైన బంగారానికి ఏమాత్రం తగ్గకుండా వివిధ డిజైన్లలో కొత్త బంగారు లోకాన్ని పరిచయం చేశారు. అదే లైట్ వెయిట్ గోల్డ్, సిల్వర్ జ్యూయలరీస్ ఎగ్జిబిషన్. ఎవరూ ఊహించనంత తక్కువ ధరల్లో లైట్ వెయిట్ బంగారు ఆభరణాలు, సిల్వర్ ఆభరణాలు, వస్తువులు లక్ష్మీ శ్రీనివాస జ్యూయలర్స్‌లో అందుబాటులో ఉన్నాయి.

## కంటికి నచ్చే రీతిలో ఆకృతులు..

భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో బంగారానిది కీలక పాత్ర. పెండ్లిళ్లు సహా ఏ శుభకార్యమైనా మహిళల ఒంటిపై పసిడి ధగధగ మెరిసిపోతూ ఉంటుంది. కానీ పూర్తిగా బంగారు ఆభరణాలు ఇప్పుడు కొనుగోలు చేసే పరిస్థితి సామాన్యులకు దాదాపు దూరమైపోయాయి. అందుకే మనకు ఏ నగ కావాలో, ఏ డిజైన్ కావాలో చూసేవారికి కంటికి నచ్చే రీతిలో వివిధ ఆకారాలలో లక్ష్మీశ్రీనివాస జ్యూయలర్స్ లైట్ వెయిట్ ద్వారా అందుబాటులో ఉంచింది. అతివలు మెచ్చేలా అన్ని రకాల ఆభరణాలు, వివిధ దేవుళ్లకు సంబంధించిన చిత్రపటాలు, బొమ్మలు, ఇలా చాలా రకాల ఆకృతుల్లో లైట్ వెయిట్ గోల్డ్, సిల్వర్ జ్యూయలరీస్ ఆకట్టుకుంటున్నాయి.

## ఎగ్జిబిషన్‌ను లాంచనంగా ప్రారంభించిన ఖమ్మం మేయర్ నీరజ

లక్ష్మీ శ్రీనివాస జ్యూయలర్స్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక లైట్ వెయిట్ జ్యూయలర్స్ ఎగ్జిబిషన్‌ను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు స్వరూపరాణి లక్ష్మీశ్రీనివాస జ్యూయలర్స్ అధినేత దుగ్గి శ్రీనివాసరావు, అభినయ్‌తో కలిసి బుధవారం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గడిచిన ముప్పై ఏండ్లుగా ఖమ్మం జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు నాణ్యత, నమ్మకంతో కూడిన వ్యాపారం చేస్తూ దుగ్గి శ్రీనివాసరావు తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. ఈ నెల 16వరకూ జరుగనున్న ఎగ్జిబిషన్‌ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకుని వారికి ఇష్టం వచ్చిన డిజైన్‌లను ఎంపిక చేసుకుని కొనుగోలు చేసుకోవచ్చని అన్నారు.

## అతివల మనసు దోస్తున్న లైట్ వెయిట్ గోల్డ్..

ప్రస్తుతం లక్ష్మీశ్రీనివాస జ్యూయలర్స్‌లో చాలా రకాల వస్తువులు లైట్ వెయిట్ గోల్డ్, సిల్వర్ ఆభరణాలు అందుబాటులో ఉన్నాయి. ప్రధానంగా గొలుసు, నక్లెస్, ఉంగరం, కిరీటము, వడ్డాణం, పట్టీలు, చెవిపోగులు, జూకాలు, నాగరం, ముక్కుపుడక, జడపాళీ, పాపిట బిళ్ల, జడగంటలు, గాజులు, దండవంకీ, కాసులపేరు, అందెలు, గజ్జెలు, మెట్టెలు, చంద్రవంక, కడియం, చామంతిపువ్వు, వివిధ రకాల నానుతాళ్లు, అన్ని రకాల ఆభరణాలు అందుబాటులో ఉండేలా ఏర్పాటుచేస్తున్నారు. తమ దుకాణంలోని లైట్ వెయిట్ గోల్డ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సంస్థ ఆధినేత శ్రీనివాసరావు కోరారు.

## అతితక్కువ దరకే ఆభరణాలు..: దుగ్గి శ్రీనివాసరావు, (లక్ష్మీ శ్రీనివాస జ్యూయలర్స్ సంస్థ అధినేత)

ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన అనంతరం లక్ష్మీ శ్రీనివాస జ్యూయలర్స్ అధినేత దుగ్గి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ.. బంగారు ఆభరణాలు నేటి రోజుల్లో సామాన్యుడు కొనుగోలు చేయలేని విధంగా ఉందన్నారు. అందుకే ప్రజలకు మెచ్చేలా ఈ వస్తువులు అందుబాటులో ఉంచామన్నారు. 24క్యారెట్ల నక్లెస్ సుమారు మూడు లక్షలకు పైగా ఉంటే లైట్ వెయిట్‌లో కేవలం రూ.పదివేల నుండి ఇరవై వేలలో లభిస్తుందన్నారు. ఇలాంటి ఎన్నో రకాల ఆభరణాలు అందుబాటులో ఉన్నాయని దుగ్గి శ్రీనివాసరావు తెలిపారు.







## మధిర మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్ష కార్యదర్శి కమిటీ ఎన్నిక

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

బుధవారం మధిర సిద్ధారెడ్డి బజార్ హెబ్రోన్ సువార్త ప్రార్ధన మందిరంలో ఎం ఎం పి ఎఫ్ సేవకుల సమావేశంలో ఏకగ్రీవముగా నూతన అధ్యక్ష కార్యదర్శులు కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా రెవరెండ్ ఎన్ బాబురావు ,జనరల్ సెక్రెటరీగా పాస్టర్ వీ జాషువా, ఉపాధ్యక్షులుగా ఎల్డర్ జి దయాకర్, కోశాధికారిగా బ్రదర్ జీవరత్నం, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా బ్రదర్ కే బాబురావు, సిస్టర్ టి శశికళ ,జాయింట్ సెక్రెటరీగా పాస్టర్ పౌలు శ్రీను, ముఖ్య గౌరవ సలహాదారులుగా రెవరెండ్ కోట ఆదాము ఎలీషా , సలహాదారులు క్రీస్తు రత్న ఎం ఆనంద రావు , రెవరెండ్ అత్తోట ఏసుదాస్, సలహాదారులుగా రెవరెండ్ టీ ఆనందరావు, రెవరెండ్ ఎం కృపాకర్, రెవరెండ్ అజయ్ కుమార్ ,బ్రదర్ కనకాంబరం గారు, పాస్టర్ టి కృష్ణమూర్తి గారు, బ్రదర్ సత్యానందం, పాస్టర్ నతనీయులు, రెవరెండ్ బిషప్ శాంతయ్య, బ్రదర్ జాను బ్రదర్ ,లంక కొండయ్య, బ్రదర్ రామారావు, పాస్టర్ జాన్ పీటర్ పాల్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



## ముసుగులో జాతిపిత బంధీ..

**- ఎన్నికలు జరిగి నెలన్నర అవుతున్నాక గాంధీ విగ్రహానికి తొలగించని ముసుగు**

కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి

ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా రాజకీయ నాయకుల విగ్రహాలు, ఫోటోలకు ముసుగులు వేసి, పోలింగ్ ముగిసిన తర్వాత వాటిని ప్రభుత్వ అధికారులు తొలగించడం సర్వసాధారణం. ఎన్నికల సమయంలో రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయడం సాధారణం. ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా ఇలా ముసుగులు వేసి, పోలింగ్ ముగిసిన తర్వాత వాటిని తొలగిస్తారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విగ్రహాల కు ముసుగులు వేయగా, వీటితో పాటు గార్ల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మహాత్మా గాంధీ విగ్రహానికి ముసుగు వేశారు .ఎన్నికలు ముగిసి నెలన్నర అవుతున్న ఇంకా మహాత్మా గాంధీ విగ్రహానికి ముసుగు తొలగించలేదు. పలుమార్లు దీని గురించి సోషల్ మీడియా మాధ్యమంలో పోస్టులు పెట్టిన పట్టించుకున్న అధికారులు, కానీ నాయకులు కానీ లేరు. స్వతంత్ర సమర యోధులలో ముఖ్యులుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన ఇన్ని రోజులు అయిన ముసుగు తొలగించక పోవడం హేయమైన చర్య గా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే ముసుగు తొలగించాలి అని కోరుతున్నారు.






# మహాసభకు రావాలని మంత్రులకు ఆహ్వానం

- **మంత్రులను ఆహ్వానించిన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ పిట్టల, వెంకటాచారి**

కారేపల్లి, జనవరి 11, కెరటం న్యూస్ ప్రతినిధి

గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా మహాసభ ఫిబ్రవరి11న ఖమ్మం పట్టణంలోని బైపాస్ రోడ్‌లో గల కృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నామని ఈ మహాసభకు విశిష్ట అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఆహ్వానించడం జరిగిందని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ పిట్టల నాగేశ్వరరావు, అనంతారావు వెంకటాచారి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన కూసుమంచిలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల తోపాటు రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి ఫిబ్రవరి11న జరిగే బహిరంగ సభకు విశిష్ట అతిథులుగా విచ్చేసి తమ సందేశాలు ఇవ్వాలని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు విన్నవించారు. దీని పై వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రులు తప్పకుండా మహాసభకు హాజరవుతామని హామీ ఇచ్చారు. ఈ మహాసభలో గ్రామీణ వైద్యులకుశిక్షణ ఇచ్చి, గుర్తింపు నివ్వాలని, అర్హులైన గ్రామీణ వైద్యులందరికీ ఇందిరమ్మ అభయ హస్తం 6 గ్యారంటీలను వర్తింపజేయాలని తీర్మానం ప్రవేశపెట్టనున్నట్లు వారు పేర్కొన్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శుల వెంట జిల్లా కమిటీ సభ్యులు పోలురాజు, కూసుమంచి మండల సభ్యులు కదారి వెంకన్న ఉన్నారు.

# నాయి బ్రాహ్మణుల హక్కుల సాధనకై ఉద్యమించాలి

## తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు: విశ్వ

కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి

సామాజిక,ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అణిచివేతకు గురవుతున్న నాయీ బ్రాహ్మణులు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ రచయిత, న్యాయవాది విశ్వ జంపాల పిలుపునిచ్చారు. గార్ల మండల కేంద్రంలో బుధవారం నాడు నోపా వార్షిక క్యాలెండర్ ను విశ్వ జంపాల ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 76 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో సమాజానికి నిరంతరం తమ సేవలను అందిస్తున్న నాయి బ్రాహ్మణులను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం అత్యంత దుర్మార్గమని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో చట్టసభలు ఏర్పడిన కానుండి నేటి వరకు నాయి బ్రాహ్మణులకు ప్రజా ప్రతినిధులుగా సీట్లు కేటాయించకపోవడం ఆయా రాజకీయ పార్టీల, ప్రభుత్వాల వివక్షపూరిత అనిచివేత చర్యగా ఆయన అభివర్ణించారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వాన్ని నడిపిన బిఆర్ఎస్ నాయకత్వం నాయి బ్రాహ్మణులను తమ అవసరాలకు



అనుగుణంగా వాడుకొని వదిలేయడం హేయమైనా చర్యగా పేర్కొన్నారు. భవిష్యత్తులో నాయి బ్రాహ్మణ నాయకులు పాలక పార్టీల ఉచ్చులో పడొద్దని తెలిపారు. నాయి బ్రాహ్మణ నాయకులు, విద్యావంతులు, మేధావులు తమ హక్కుల సాధన కోసం ఏకీకరణ దిశగా కదులుతూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా నాయి బ్రాహ్మణ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనిందర్, నోపా ఉపాధ్యక్షులు లింగంపల్లి దయానంద్, కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ అధ్యక్షులు, ప్రముఖ కవి గాయకుడు తూముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తూముల సదానందం, సిపిఐ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయి బ్రాహ్మణ సంఘం గార్ల మండల అధ్యక్షులు జంపాల సతీష్, ఆ సంఘం నాయకులు ఉద్దనపల్లి కాశయ్య, మంతెన శాంతారావు, ఎల్లంకి వీరబాబు, ఎల్లంకి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధలతో విద్యార్థి రైతు ఆత్మహత్య!

కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి

గార్ల మండలం పుల్లూరు గ్రామ పంచాయతీ శివారు గుడిపాటి బంజార గ్రామం లో ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఏంఏ, బీ.ఈడి విద్యార్థి చాపల వెంకన్న(38) పురుగుల మందు తాగి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో చోటుచేసుకుంది .గార్ల ఏఎస్ఐ వీరారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గార్ల మండలం పుల్లూరు పంచాయతీ శివారు గ్రామం గుడిపాటి బంజరకు చెందిన చేపల వెంకన్న ఉన్నత చదువులు చదివిన ఉద్యోగం రాకపోవడంతో వారసత్వంగా



సంక్రమించిన ఎకరం 20 గుంటల మిట్ట భూమిలో మిర్చి తోటను సాగు చేస్తున్నాడు.గత ఏడాది మిర్చి తోట రోగాల బారిన పడడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో మరల అప్పులు చేసి సాగు చేయగా రోగాలు అధికం కావడంతో దిగుబడి తగ్గడంతో చేసిన అప్పులు తీరిపోతాయో లేదో అని తీవ్ర మనస్థాపానికి గురైన వెంకన్న పురుగుల మందు సేవించి సమీపంలోని బావిలో పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అటువైపుగా వెళ్లిన గొర్రెలు కాపరి బావిలో శవాన్ని గమనించి గ్రామస్తులకు సమాచారం అందించారు దీంతో చుట్టుపక్కల రైతులు మృతదేహాన్ని బయటికి తీయగా చాపల వెంకన్న గా గుర్తించారు.మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య సుజాత ఫిర్యాదు మేరకు గార్ల ఏఎస్ఐ వీరారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## శెట్టిని పరామర్శించిన మంత్రి తుమ్మల

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు అన్న సుధాకర్ అనారోగ్యం కారణంగా ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ దృష్ట్యా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తన అనుచరులతో కలిసి బుధవారం సాయంత్రం రంగారావు నివాసానికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు, మృతికి దారితీసిన కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల వెంట మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిశోర్, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు మహ్మద్ జావీద్,పార్టీ ప్రముఖులు సాధు రమేష్ రెడ్డి,పొదిల రవికుమార్, సింగు నర్సింహారావు,దొబ్బల సౌజన్య, కొత్త సీతారాములు, తాళ్లూరి హన్మంతరావు,గట్టు మోహన్ రావు, కూరాకుల గోపీ, వాలబోయిన వెంకటేశ్వర్లు, నల్లమల వేణు, హనుమారెడ్డి,గుండపనేని నర్సింహారావు ఉన్నారు.



## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న బొల్లెద్దు సంధ్య

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

చేతులెత్తివేడుకుంటున్న ఎలాగైనా నాభర్తను కాపాడండి అనిబోరున విలపిస్తున్న  కొండ ఆంజనేయులు ఆరోగ్య పరిస్థితి సరిగా లేక ఇంట్లో గడవని పరిస్థితులలో మానవతా దృక్పథంతో బియ్యం నిత్యవసర సరుకులు కూరగాయలు అందించారు టీచర్ సంధ్య మరియు హనీ టిఫిన్ సెంటర్ శాంతి థియేటర్ ఎదురుగా కమలా గారు. ఇద్దరు చంటి బిడ్డలతో కుటుంబ పరిస్థితి గడవక భార్య ప్రమీల ఎంతో ఇబ్బంది పడుతుండగా బియ్యం నిత్యవసర సరుకులు కూరగాయలు అందించి మానవత్వం చాటుకున్నారు. కన్న తల్లులను కూడా పట్టించుకోకుండా వదిలేస్తున్న ఈ రోజుల్లో తనకు ఉన్న దానిలోనే కొంత నిరుపేదలకు అందించటం అనాథ ఆశ్రమాలలో అన్నదానాలను నిర్వహించటం తో పాటు చదువుకునే పేద విద్యార్థులకు  ఆర్థికంగా ఎంతో సహాయం చేస్తున్న మధిర వాస్తవ్యులు కీర్తిశేషులు బొల్లెద్దు బిక్షం (స్టేషన్ మాస్టర్) కుమార్తె రత్నం కంటి ఆసుపత్రి డాక్టర్ రమేష్ బాబు గంగాభవాని మేనకోడలు బొల్లెద్దు సంధ్యా గారిని మరియు హనీ టిఫిన్ సెంటర్ కమల గారిని పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

### కాంగ్రెస్‌లో విభేదాలు సృష్టించేందుకు

# బీఆర్ఎస్ సోషల్ మీడియా కుట్ర

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య

ఖమ్మం, జనవరి10, కెరటం న్యూస్

బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిని బయట పెడుతూ, ప్రజల వద్దకు ప్రభుత్వ పరిపాలన తీసుకొచ్చిన కాంగ్రెస్‌లో విభేదాలు సృష్టించేందుకు బీఆర్ఎస్ సోషల్ మీడియాలో కుట్రలు జరుగుతున్నాయని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆరోపించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో దొబ్బల సౌజన్య మాట్లాడారు. సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు మల్లు నందిని మాటలను ఈక్రమంలోనే వక్రీకరించారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ సత్తాను చాటిందని ఆమె చెప్పగా, ఈ మాటలను తప్పులుగా ప్రచారం చేశారన్నారు. విలేకరుల సమావేశంలో మహిళా కాంగ్రెస్ నాయకులు దామా స్వరూప, గుత్తా ద్రౌపతి, కొత్తపల్లి పుష్ప, నల్లమోతు సుగుణ, దివ్యా, గీతా, బిక్కసాని స్వరూప పాల్గొన్నారు.







# త్రివేణిలో ముగ్గుల పోటీ..

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

సంక్రాంతి పండుగ సందర్భంగా త్రివేణి పాఠశాల ఖమ్మంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. అలాగే స్త్రీలకు ముగ్గుల పోటీ పురుషులకు పతంగులు తయారు చేయడంలోనూ పోటీలను నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఈ పోటీలో పాల్గొని పాఠశాల ఆవరణలో రంగురంగుల రంగవల్లులతో సంక్రాంతి శోభను ఆవిష్కరించారు. రంగురంగుల పతంగులను తయారుచేసి ఆకాశంలో ఎగరేసి రంగుల మయం చేశారు. పంటలు చేతికొచ్చి రైతులంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సంప్రదాయాలు కొనసాగించాల్సిన

# భాధ్యత మనందరిది

- మాటూర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

మధిర మండలంలోని మాటూర్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థినులకు రంగవల్లుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిది అని పేర్కొన్నారు. అనంతరం రంగవల్లుల పోటీల విజేతలకు పి ఇ టి రమాదేవి బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## శబరిమలై బయలుదేరిన స్వాములు

కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి

గార్ల మండల కేంద్రంలో శ్రీ ధర్మశాస్త్ర పీఠం సభ్యులు ఈరోజు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ప్రసన్న గురుస్వామితో  ఇరుముడి కట్టించుకోని కేరళ రాష్ట్రంలో ఉన్న శ్రీ హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామి వారి దర్శనార్థం బయలుదేరారు. అయ్యప్ప స్వామి దీక్ష స్వాములకు ప్రతి సంవత్సరం లాగానే ఇరుముడి రోజున ఈ సంవత్సరం కూడా గురు స్వామి వల్లపుదాసు వెంకటేశ్వర్లు సునిత దంపతులు స్వాములకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వెంపటి దుర్గారావు తోడేటి విజయరాముడు తానం కొండల్ రెడ్డి వల్లపుదాసు వెంకటేశ్వర్లు, మాలాధారణ స్వాములు తాళ్లూరి రవీందర్ వీరభత్తిని రాము సూత్రపు జయశంకర్ పందుల నారాయణ పోలంపల్లి బిక్షపతి జమాల్పురి కిషోర్, సంగిశెట్టి రజనీకాంత్ మండా శ్రీను గంగావత్ అరుణ్, గార్ల మండలం ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

